# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం **తెలంగాణ ప్రాంతీయం**

07 సెప్టెంబర్ 2024




## పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం

-జిల్లాలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

-సమర్థవంతంగా అమలు కలెక్టర్

-పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం..

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6( నినాదం న్యూస్)**

జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం పైత్ర గ్రామాల్లో సంబంధిత జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసి గ్రామ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా గ్రామంలో దోమల నివారణకు చేపడుతున్న యాంటీ లార్వెల్ ఆపరేషన్లను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకుండా తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధులు దరి చేరమని చెప్పారు. వాతావరణంలో మార్పు వలన అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉన్నదని ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురి కావద్దని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపిడిఓ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


వికారాబాద్ హస్తం పార్టీలో

కార్యక్రమాలకు పిలుపు అందడం లేదంటున్న సీనియర్ నేతలు

## అలుముకుంటున్న అసహనం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**

వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అసహనం అలుముకుంటుందని కొందరు నేతల దూరనికి అదే ప్రధాన కారణమని కనీసం సమాచారం అందడం లేదంటూ అనుచరులలో వినికిడి, అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ మారి కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ నేతలు, ముందు నుండి పార్టీ కోసం పనిచేస్తున్న కొందరు సీనియర్ నేతలు అసహనంతో దూరంగా ఉంటున్నారని, కార్యక్రమాలలో మీరు కనిపించడం లేదు ఏంటండీ అని అడగడంతో మాకు సమాచారం ఉండటం లేదని ఏం చేయాలో తోచని పరిస్థితిలో ఉన్నామని వివిధ మండలాల పట్టణ నాయకులు వారిలో వారే చర్చించుకుంటున్నట్టు సమాచారం. మండలానికి ఒక నాయకుడు మాత్రమే అన్ని విషయాలు చూసుకుంటున్నారని, సీనియర్లకు, ముఖ్యమైన వారికి జోక్యం చేసుకునే అవకాశాలు లేవని వారికి కనీసం సమాచారం రావడంలేదని



వాపోతున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలు తీరు మాకు నచ్చక పార్టీ మారి మరో నాయకున్ని గెలిపించుకుంటే కార్యక్రమాలకు కనీసం పిలుపు అందకపోవడంతో స్థిరంగా ఉండిపోతున్నారట. అయితే ఇప్పటికే వికారాబాద్ పట్టణంలో ముఖ్య నేతలు రెండు వర్గాలుగా ఏర్పడి తలో దారిన కార్యక్రమాలు చేసుకుంటున్న తీరు అందరికి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల అనంతరం మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారి అనుచరుల పరిస్థితి పెనకపైనుండి జారి పోయిలోపడ్డట్టు అయిందని లబోదిబోమంటున్నారు. గతంలో పదవుల్లో ఉన్నా మాకు సరైన గౌరవం దక్కలేదని కొందరు. అభివృద్ధి కోసమే పార్టీ మారమని మరికొందరు హస్తం గూటికి చేరిన అక్కడ ఇమ్ముడుకోలేక తీవ్రమైన నిరాశతో దూరంగా ఉండి పోవాల్సి వస్తుందంటూ నిరాశతో ఉన్నామని చెప్పుకుంటున్నారు. పార్టీ మారిన ముందుకొచ్చి నిలబడలేని పరిస్థితిలో రంజిత్ రెడ్డి అనుచరులు అయోమయంలో ఉన్నారట. మండలానికో నాయకుడు మాత్రమే అన్ని విషయాలు చూసుకుంటే మరి పార్టీలో మేము ఎందుకు ఉండాలి మేమేంచేయాలి అంటూ వారికి వారే అసహనం వెల్లబోసుకుంటూ సమయం కోసం వేచి చూస్తున్నారట. మునుముందు ఈ అసహనం సర్దుకొని ముందుకు సాగుతారో లేక ఏలాంటి పరిణామాలకు దారి తీస్తాయో వేచి చూడాలని పలువురు చర్చించుకుంటున్నారు.

## వినాయక చవితి, మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి




- జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**

అపోహాలు, అసత్య ప్రచారాలను నమ్మొద్దు,ఐక్యమత్యంతో ఉంటేనే శాంతి వాతావరణం ఉంటుందని. వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి అన్నారు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో రాబోయే పండుగలు మీలాద్ ఉన్ నబీ, గణేష్ ఉత్సవాలను దృష్ట్యా -మిగతా 2లో

## నక్ష రోడ్డును సైతం వదలని అక్రమార్కులు

- నక్ష రోడ్డుపై నిర్మాణానికి ప్రయత్నం
- ఎమ్మెల్యే యాదయ్యకు ఫిర్యాదు చేసిన రామంతపురం వార్డు వాసులు
- ఎమ్మార్వో స్పందించి, చర్యలు తీసుకోవాలని సూచించిన ఎమ్మెల్యే



**చేవెళ్ళ/శంకర్ పల్లి, ప్టెంబర్ 06 (నినాదంన్యూస్):**

ఎన్నో ఏళ్లుగా ఉన్న నక్ష రోడ్డును సైతం కబ్జా చేసి కొందరు అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యాదయ్యకు రామంతపూర్ వార్డు వాసులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రామంతపూర్ వార్డు పరిధిలోని సర్వే నంబర్ 40 పరిధిలో గల నక్ష రోడ్డును కొందరు వ్యక్తులు కబ్జా చేసి, నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయానికి సంబంధించి శంకర్ పల్లి మున్సిపల్‌లో ఇదివరకే ఫిర్యాదు చేయడం జరిగిందని,ఆ సమయంలో నిర్మాణం పనులు అపడం జరిగిందని,మళ్ళీ ఈ మధ్యలో మళ్లీ నిర్మాణ పనులు మొదలుపెట్టారని ఎమ్మెల్యేకు విన్నపించారు.

దీనిపై వెంటనే చర్యలు తీసుకొని, నిర్మాణాన్ని ఆపే విధంగా కృషి చేయాలని వారు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ వెంటనే శంకర్ పల్లి ఎమ్మార్వో స్పందించి, నిజా నిజాలు తెలుసుకొని నక్ష బాటను ఆక్రమించినట్లయితే అట్టి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఎమ్మెల్యేనకు వినతి పత్రం అందించిన వారిలో కౌన్సిలర్ సిహెచ్ అశోక్, మాజీ సర్పంచ్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్,బి ప్రశాంత్, ఎమ్ సామెల్ తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలని సందర్శించిన బిఆర్ఎస్ బృందం

### - విద్యార్థులకు మద్దతు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6( నినాదం న్యూస్)**
గౌలిదొడ్డి గురుకుల పాఠశాలను బీఆర్ఎస్ బృందం సందర్శించింది. మాజీమంత్రులు కొప్పుల ఈశ్వర్, జగదీశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాల్ రాజు, బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్, సైదులు తదితరులు గౌలిదొడ్డి గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రమోద్ అనే విద్యార్థి మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో పాత అధ్యాపకులను తొలగించిన సొసైటీ ఒక్కసారిగా 18 మంది అధ్యాపకులను తొలగించి కొత్త వారిని నియమించారని, వారికి జేఈఈ, ఐఐటీ లాంటి సబ్జెక్ట్ లను బోధించిన అనుభవం లేదని, 6వ తరగతి వరకు బోధించిన టీచర్లను తీసుకువచ్చి మాకు పాఠాలు చెప్పిస్తున్నారని, వారిని ఏ డౌట్ అడిగినా గూగుల్ చేస్తున్నారని, మాకు కాలేజీ స్థాయిలో బోధించిన అనుభవం లేదని వారే చెబుతున్నారని, అలాంటి వారిని ఇక్కడికి తీసుకువచ్చి మా చదువులను నాశనం చేస్తున్నారని అన్నారు. కనీసం ప్రిన్సిపల్ కూడా లేదని తెలిపారు. మరో విద్యార్థి అశోక్ మాట్లాడుతూ.. తమకు సరైన అధ్యాపకులు లేక చదువులు సాగడం లేదని, ఇలా అయితే మా విద్యా సంవత్సరం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవం లేని అధ్యాపకులను తీసుకువచ్చి మాపై రుద్దుతున్నారని, గురుకుల పాఠశాలలు అంటే అధికారులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. పేరెంట్స్ కమిటీ సభ్యుడు సురేష్ మాట్లాడుతూ.. మా పిల్లలు బాగా చదివి ప్రయోజకులు అవుతారని గురుకుల పాఠశాలలో చేరిపిస్తే ఇప్పుడు కనీసం అధ్యాపకులు కూడా లేక చదువులు సాగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు సరైన అధ్యాపకులను నియమించక పోతే సోమవారం సెక్రటేరియట్ ముట్టడిస్తామని గౌలిదొడ్డి గురుకుల పాఠశాల విద్యార్థులు హెచ్చరించారు. అనంతరం ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద వర్గాలకు చెందిన ప్రతిభావంతులు గురుకుల పాఠశాలలో చదువుతున్నారని, వారికి నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రైవేట్ రంగంలో నిష్ణాతులైన అధ్యాపకులను తీసుకువచ్చి బెస్ట్ స్టూడెంట్ కు బెస్ట్ స్టడీని అందించాలన్న లక్ష్యంతో గురుకులాలను నడిపామని తెలిపారు. విద్యార్థుల కష్టాలను తీర్చేందుకు శయాశక్తుల కృషి చేస్తామని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. విద్యార్థులకు ఇలాంటి దుస్థితి రావడం బాధాకరమని మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, కానీ ఈ ప్రభుత్వం విద్యార్థులను రోడెక్కేలా చేసిందని మండిపడ్డారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో గురుకులాలను ఏర్పాటు చేశామని, దేశమే మనవైపు చూసేలా విద్యా వ్యవస్థ ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టేశారని తీవ్రంగా విమర్శించారు. మూడు నెలల నుండి రెగ్యులర్ ప్రిన్సిపల్ ను కూడా నియమించలేని దుస్థితిలో ఉందని, ఇప్పుడు టీసీలు తీసుకుని బయట చదివేందుకు పేద పిల్లలకు లేదని ఎస్సీ, ఎస్టీ, వెనకబడిన పిల్లలపై చిన్న చూపు చూస్తుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని, పిల్లల కోసం ఎంత వరకైనా పోరాటం చేస్తామని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వినాయక చవితి, మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)
పలు శాఖల అధికారులు, వివిధ కమిటీ సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మీలాద్ ఉన్ నబీ మరియు వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని, మీలాద్ ఉన్ నబీ, గణేశ్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులను, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని, వికారాబాద్ అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు కాపాడుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను వరస క్రమంలో పెట్టి ట్రాఫిక్ జామ్ లు కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క వినాయకుని మండపం దగ్గర,మీలాద్ ఉన్ నబీ ర్యాలీ లలో వాలంటీర్ల పెట్టుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ, మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగదంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ మాల ధారణ ప్రారంభం

**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**
భక్తులందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రుల ఉత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ జగదంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని తెలంగాణ దీక్ష గురువు బోజు మహారాజ్, సేవాలాల్ మహారాజ్ పూజారి జరుపుల రాజు నాయక్, ఒక ప్రకటనలో అన్నారు. శుక్రవారం 20 24 దీక్ష ధరించు వారు అందరూ ఈ నెల 16న సోమవారం త్రయోదశి రోజున ఉదయం 5:30 నిమిషాల నుండి 11:30 నిమిషం వరకు మాల ధరించబడవు, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో దీక్ష తెలంగాణ దీక్ష గురువు బోజు మహారాజ్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించబడును. మహబూబ్ నగర్ జిల్లా మండలం జడ్చర్ల గ్రామం పెద్ద దిరాల, వాయిల గడ్డ తండా కు హాజరు కావాలని పిలుపునిచ్చారు. భక్తులు ఎవరైనా ఉంటే సోమవారం ఉదయం రావాలన్నారు. మాల ధారణ 21 రోజులు వేసుకోగలరు.. మైసిగండి సేవాలాల్ మహారాజ్ పూజారి రాజుకు నెంబర్ 9390874100 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు భక్తులు స్నేహితులు బంధువులు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

### - మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6( నినాదం న్యూస్)**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిత్య పూజలు నిర్వహించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకోని మట్టి వినాయకులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయం భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కోర్సులలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశాలు

### - ప్రిన్సిపల్ సురేంద్రబాబు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**



ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కోర్సులలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశాలు ఉన్నట్లు ప్రిన్సిపల్ సురేంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు 5-9-2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఇదివరకు జరిగిన విడుదలలో దరఖాస్తు చేసిన వారు మళ్ళీ చేయాల్సిన అవసరం లేదన్నారు. పదవ తరగతి / ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ఈ అవకాశం కలదు అయితే కొన్ని కోర్సులకు మాత్రమే ఎనిమిదో తరగతి ఉత్తరం అయిన విద్యార్థులు అర్హులని ఆ వివరాలన్నీ వెబ్సైట్లోని పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. 1-08-2024నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులకు అర్హులు అయితే ఏ వయసు వారైనా దరఖాస్తులకు అర్హులేనన్నారు. వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్సైట్లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఎ లలో ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు 11- 9 -2024 నుండి 20-09-2024 ఉదయం 11 గంటల వరకు ప్రతిరోజు ఐటిఐ ని సంప్రదించవలసిందిగా తెలిపారు. మధ్యాహ్నం నిర్దిష్టమైన వారికి కౌన్సిలింగ్ చేయబడునని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. పైన నిర్దేశించిన పద్ధతిన ప్రతిరోజు 11-9-2024 నుండి 20-9-2024 వరకు జరుగునని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మిగతా వివరాలకు 9177472488, 8555865421, 9177954208 సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలలో తెలిపారు.

## శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలి

**మండపాల ఏర్పాటులో పోలీస్ వారి సూచనలు పాటించాలి**

**సోషల్ మీడియాలో వచ్చే పుకార్లును నమ్మొద్దు**

**ఏ సమస్య వచ్చిన లోకల్ పోలీస్ వారికి లేదా డయల్ -100 కు కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించండి**

**జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6(నినాదం న్యూస్)**
7వ తేది నుండి జరగబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను, ఈద్ - మిలాద్- ఉన్ - నబీ,ఇతర పండగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి వినాయక చవితి మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. రాత్రి సమయాలలో మండపాల దగ్గర తప్పని సరిగా నిర్వాహకులు ఉండాలని, గస్తీ పోలీసులు కూడా అక్కడకు వచ్చి చెక్ చెయ్యడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనం జిల్లా యంత్రాంగం సూచించిన ప్రదేశాలలో మాత్రమే జరుపాలని , నిమజ్జన ప్రదేశాలలో క్రెన్స్, బారికెడ్స్ వంటివి ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని అన్నారు. పండుగల సమయంలో అక్కడక్కడా ఏమైనా చిన్న సంఘటనలు జరిగితే లోకల్ పోలీసుల దృష్టికి లేదా డయల్ -100 కు కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించాలని అన్నారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# సీనియర్ సిటిజన్ కార్యాలయం ప్రారంభం



**కాప్రా సెప్టెంబర్ 6: నినాదం న్యూస్**

డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని లక్ష్మి పురం కాలనీలో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కి ఈ కార్యాలయం ఎంత గానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కమ్యూనిటీ హాల్ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన**

డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జి ఆర్ రెడ్డి నగర్ లో నూతనంగా 30 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏ ఈ కీర్తి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ షాపులను భర్తీ చేయించ గలరు

**-మున్సిపల్ చైర్మన్ లు దుర్గాప్ప గారి అశోక్ గౌడ్**





**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**

నర్సాపూర్లో మూడు రేషన్ డీలర్ షాపులు ఖాళీగా ఉన్న భర్తీ చేయడంలో నిర్లక్ష్యం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నందు షాపులను భర్తీ చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు పలువురు వినతి పత్రం అందజేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఆడిటోరియంలో శుక్రవారం నాడు జిల్లా డెవలప్మెంట్ కో ఆర్డినేషన్ అండ్ మోటార్నింగ్ కమిటీ (దిష )మీటింగ్ లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దిశాపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికి, కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా లేఖలు అందజేశారు. స్పందించిన ఎంపీ, కలెక్టర్ వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

**ప్రధానోపాధ్యాయులకు యుడైస్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం**

**సందర్శించిన మండల విద్యాధికారి**

**కొల్చారం సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**

నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్చారంలో మండల్ లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కళాశాల ప్రిన్సిపల్ లకు యుడైస్ పైన రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలను ఏ విధంగా నమోదు చేయాలి అనేది తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడానెరు. ప్రధానోపాధ్యాయులందరూ నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, త్వరలోనే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష ఉంటుందని దానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన చేయాలని ఈ పరీక్షలు 3వ, 6వ, 9వ తరగతి లకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల వనరుల సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టి గణేష్‌ని వాడుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం

**- సొంటి రెడ్డి పున్నారెడ్డి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**




పర్యావరణ పరిరక్షణకు కృత్రిమ వినాయకులను విడనాడి మట్టి వినాయకులను (గణేశులను) పూజిద్దామని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ పాఠశాల విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం శ్రీఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులందరికీ మట్టి వినాయకుల ప్రతిమలను సొంటి రెడ్డి పున్నారెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ వినాయకులు తయారీ అనంతరం ఆకర్షణీయంగా మార్చుటకు అలంకరణ కోసం ఉపయోగించే రంగులలో ఎక్కువ మొత్తంలో మెర్క్యురీ, లెడ్ ఉంటుందనీ వీటి ద్వారా నీరు కలుషితం కావడంతోపాటు మానవుల నరాల వ్యవస్థపై, పిల్లలు, గర్భిణీ స్త్రీలపై దుష్ప్రభావం చూపిస్తాయన్నారు. ఆకర్షణీయమైన రంగురంగుల కృత్రిమ వినాయకులను విడనాడి ప్రకృతిని కాపాడే మట్టి వినాయకులను పూజిస్తే పుణ్యంతో పాటు ప్రకృతిని పర్యావరాణాన్ని కాపాడిన వారి మౌతామని పేర్కొన్నారు. ఆకర్షణీయమైన రంగురంగుల కృత్రిమ వినాయకులను పూజించి నవరాత్రుల సందర్భంగా ఆ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయాలని ప్రయత్నించినప్పుడు చర్మంపై దురద దద్దుర్లు వంటి అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయన్నారు. కలుషితమైన నీరు కళ్లలోకి వెళ్లడం వలన కండ్లు మంటగా అనిపించడం, కళ్లలో ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు వస్తాయి. మానవులకు పర్యావరణానికి అనేక సమస్యలు తెచ్చి పెట్టే కృత్రిమ వినాయకులను పూర్తిగా త్యజించి మట్టి గణపతికే ప్రాధాన్యత ఇవ్వడం వలన మన కుటుంబంతో పాటు, సమస్త ప్రాణికోటి పర్యావరణం ఆరోగ్యంగా ఉంతుందని ఆయన వివరించారు.

# ప్రవాస భారతీయ వాసవి సంఘం ఆధ్వర్యంలో పుస్తక మిత్ర ఏర్పాటు

**శేరిలింగంపల్లి జోన్ సెప్టెంబర్ 06( నినాదం న్యూస్):**

మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రవాస భారతీయ వాసవి సంఘం ఆధ్వర్యంలో పుస్తక మిత్ర ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు అర్థం చేసుకునేందుకు వీలుగా తీర్చిదిద్దారు. మానవ విలువలు ,నైతిక జీవన విధానం తెలియజేసే పుస్తకాలు అందుబాటులో ఉంచారు. పాటలు ,పద్యాలు నీతి కథలు నైతిక విలువలు పెంపొందించే వివిధ రకాల 683 రకాల పుస్తకాలు కొనుగోలు చేసి పాఠశాలకు అందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ముఖ్యఅతిథిగా హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు బసవలింగం ,పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ బాలమని, ప్రేమ్ కుమార్, రాజగోపాల్ రెడ్డి, లీలాదేవి, సారిక, ప్రసాద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శాంతి అర్జున్ తదితరులు బదిలీపై వెళ్లిన శ్యాం సుందర్ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు పలికారు. సిఆర్పియూ అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రఘుపతి రెడ్డి నాగయ్య, రమేష్, పద్మవాణి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**- ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు**



**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**

సమాజ అభివృద్ధి యువత ఉజ్వల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమని ప్రొఫెసర్లు భాస్కర్, తిరుపతి, శంకర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ జిల్లా పేరు ప్రఖ్యాతి గాంచిన ప్రభుత్వ సిటీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగంలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్కం పార్టీని సీనియర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ సమాజం అభివృద్ధి ఉజ్వల భవిష్యత్ విద్యతోనే సాధ్యమన్నారు. రాబోయే తరాలకు యువత ముందడుగు వేస్తూ సాంకేతిక పరిమాణాన్ని పరిశీలించి రాబోయే యుగానికి అంకిత భావంతో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశ భవిష్యత్తు అభివృద్ధిని తోడ్పాటు ఉండాలని గుర్తు చేశారు. విద్యతోనే అన్ని రంగాల రాణించాలన్నారు. విద్యార్థులు ఈ మూడు సంవత్సరాల అద్భుతమైన అవకాశంగా భావించి జీవితాలను ఉన్నత స్థాయిని ఎదిగేలాగా తీర్చిదిద్దుకోవాలని ప్రొఫెసర్లు భావించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యార్థులకు ఇచ్చిన ఒక గొప్ప అవకాశం విద్య, కాలం వృధా చేసుకోకు నిరంతరం కష్టపడుతూ ఉన్నత స్థానాలు ఎదగాలని అఖిల భారతీయ స్థాయిలో ఉద్యోగాలలో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు భూపాల్, అనిల్ విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన

**కొడంగల్ సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**

కొస్గి పట్టణం లోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టాస్క్ సిఓ శ్రీకాంత్ ,కళాశాల ప్రిన్సిపాల్ డా"ఎం.శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్క్ లూయిస్, హేమంత్ కృష్ణ లు మాట్లాడుతూ,ఇంజనీరింగ్ విద్యార్థులకు కావాల్సిన నైపుణ్యాలను వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ విద్యాభ్యాసం తో పాటు అదనంగా వృత్తిపరమైన,సామాజికమైన నీతి, పారిశ్రామిక అవకాశాలు, సార్వత్రిక మానవ విలువలు, సాంఘిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.



## అంగన్వాడీలలో పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**
అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశ బాలికలకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఐసీడీఎస్, ఏసీడీపీవో వెంకటరమణమ్మ సూపర్ వైజర్లు జయంతి, విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని శ్రీరామ్?నగర్ కాలనీ, జంబికుంట కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక మాసోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేకంగా నిర్వహించిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు శిరీష, అశ్విని, రేణుక, స్మరణ, మమత, శివరాణి, గుణశ్రీ, మమత, సిద్ధమ్మ, వినోద తదితరులు పాల్గొన్నారు.

## తరిగోపుల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్:**
ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరికీ వారి జీవితంలో గురువు చాలా అవసరమని, ఏమి ఆశించకుండా విద్య నేర్పేది కేవలం ఒక్క ఉపాధ్యాయుడేనని, గురువు గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యావేత్తలకు సముచిత స్థానం కల్పించాలని, విద్యార్థులను ఉన్నత స్థాయిలో రూపొందించడంలో కీలకపాత్ర ఉపాధ్యాయులదని కొనియాడారు. ఉన్నతమైన గమ్యాల ప్రవాహ నావ లా ఉపాధ్యాయుడి కృషి ఉంటుందని, ఉన్నతమైన సమాజ నిర్మాణానికి ఆద్యం పోస్తూ విద్యార్థుల ఎదుగుదలను చూసి మురిసిపోయే అలసిపోని అక్షర యోధునిగా అవని కి వెలుగులు పంచే బావి తరాల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువులు చూపించే సన్మార్గంలో ప్రతి విద్యార్థి నడుచుకుంటూ కన్న తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రాంతానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టేలా ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ సౌజన్యను కలిసిన కాంగ్రెస్ నేతలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సౌజన్యను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు. కమిషనర్ సౌజన్యం కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో 6 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగ్గా మధుసూదన్ రెడ్డి, 4 వ డివిజన్ అధ్యక్షులు,మద్ది నారాయణరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ రఫత్, 22వ డివిజన్ సీనియర్ నాయకులు మేడ శ్రీనివాసరావు, వెంకట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**



ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి జడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు, శుక్రవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో హైదరాబాద్ కామినేని ఆసుపత్రి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్య తో చీపునుంతల గ్రామాలలో ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు, ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో వైద్యాధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు, శిబిరంల 243 మంది స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, వైద్య జలుబు దగ్గు గొంతు, డెంగు మలేరియా, నొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన రోగాలకు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజన్ వ్యాధుల గ్రామలలో వ్యాపిస్తున్నాయని, ఆరికట్టేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆదేశాల మేరకు పిలుపుమేరకు సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే వలస ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మోహన్ రెడ్డి, యాదయ్య, యాదయ్య, శ్రీశైలం యాదవ్, జానయ్య, మనోహర్, ఆంజనేయులు, ఆంజనేయులు, రాఘవేందర్ గౌడ్, యాదయ్య, సుధాకర్, శేఖర్, కుమార్, బోదాసు నరసింహ, సుభద్ర, వీరన్నపల్లి ఆనంద్, శివ, రాఘవేందర్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు, వైద్య అధికారుల సిబ్బంది, పెద్దలు, నాయకులు, అభిమానులు, యువకులు, వైద్య సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచదేశాల, రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**- భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్**

**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**



ప్రపంచ దేశాల, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భక్తులకు మిత్రులకు ఆత్మీయులకు వినాయక చవితి పర్వదినం సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ గణేష్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరి చేర్పించేవాడు వినాయకుడిని ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనని కాబట్టి అది దేవుడుగా కొలుస్తారన్నారు. ఏనుగు, తల మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండడం చేత ఏకదంతుడుగా కీర్తించబడతాడని దేవగణలకు అధిపతి కాబట్టి గణపతి పూజలు అందుకుంటున్నారని, సకల లోపల సర్వజనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. చక్కటి వాతావరణం ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ భక్తులకు పిలుపునిచ్చారు. భక్తులందరూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు.

## వినాయక చవితి ఉత్సవాలకు హాజరుకావాలని మేయర్ కు పలువురి ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిని కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ప్రత్యేక ఆహ్వాన పత్రికలు అందజేశారు. అందులో భాగంగా నిజాంపేట్,బాచుపల్లి,ప్రగతి నగర్ సంబంధిత పలు యూత్ అసోసియేషన్ ,రెసిడెన్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి వారి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ఆహ్వానించారు. వీర్ భగత్ సేవక్ అసోసియేషన్ సభ్యులు. మేయర్ ను కలిసి వారి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. శ్రీ కృష్ణ యూత్ సభ్యులు సభ్యులు మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిని కలిసి వారి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.



## షాపూర్ నగర్ పి అండ్ ఆర్ కమ్యూనికేషన్ ను ప్రారంభించినా కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ వాసులు ప్రేమ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన పి అండ్ ఆర్ కమ్యూనికేషన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పాల వెంకటేష్, అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సత్యనారాయణ, గుండు విజయ్, శ్రీనివాస్ రావు, రజాక్, అజయ్, గఫ్ఫార్, ఖలీమ్, రహీమ్, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

**- మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్**

**- వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు**

**చేవెళ్ల సెప్టెంబర్ 06( నినాదం న్యూస్):**
పంటలను కాపాడుకునేందుకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ అన్నారు. గత నాలుగు ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను శు క్రవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతి పంట కూరగాయలు పంటలను కాపాడు కోవడం కోసం పలు సూచనలు చేశారు. ప్రత్తి పంట రైతు పంట పొలాల్లో నీటి నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు నీటిని తీసివేయాలన్నారు. పంట త్వరగా కోలుకోవడానికి 10 గ్రాముల యూరియా లీటర్ నీటిని కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు, ఉద్యానవన అధికారిని కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న ట్రినిటీ స్కూల్ పసి హృదయాలు



**మునగాల,సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలోని ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రైమరీ సెక్షన్ కు సంబంధించిన పసిపిల్లలు రూపాయి రూపాయి జమ చేసి ఆర్థిక సహాయాన్ని అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే...ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కొన్ని ప్రాంతాలు వరదలలో చిక్కుకున్న సంగతి తెలిసిందే... ఈ క్రమంలో ఖమ్మం ప్రకాష్ నగర్ ప్రాంతానికి చెందిన 9 మంది వరద మధ్యలో చిక్కుకుపోయి ఉండడంతో వారిని కాపాడే క్రమంలో సుభాన్ అనే వ్యక్తి ప్రాణాలకు తెగించి వారిని కాపాడి తన మానవత్వం ను చాటుకున్నాడని... సుభాష్ ప్రాణాలకు తెగించి చూపిన ధైర్య సాహసాలకు ట్రినిటీ పసిపిల్లలు చిన్న సాయమైన పెద్ద మనసుతో చేయాలని దాతృత్వంతో ఆలోచన చేసి తమ తల్లిదండ్రులు చాక్లెట్లు బిస్కెట్లు కోసం ఇచ్చే రూపాయి రూపాయిని జమ చేసి 2500 నగదును శుక్రవారం స్కూల్ యాజమాన్యంతో కలిసి స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు కు అందజేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ...

నిజంగా ఈ పసిపిల్లల హృదయాలు సాయం అందించుటలో ముందుండటం, వారిచ్చింది చిన్న సాయమైనా వాళ్ళ పెద్ద మనసులకు చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. పసిపిల్లల చిరు సాయం అందరికీ మార్గదర్శకమని.. వరదలు వర్షాల కారణంగా సర్వస్వం కోల్పోయిన బాధితులకు ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా సాయం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు, ఉపాధ్యాయులు నాగరాజు,కె.వి.ఆర్,కోటేశ్వరి, అరుణ,నవ్య,విద్యార్థినులు కాసార్ల సహస్ర, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవలు ఎనలేనివి : జి.ఎస్.రెడ్డి



**మునగాల,సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు ఎనలేనివి అని, ముందు ముందు మరిన్ని సేవలు చేయాలని మునగాల మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ జి.ఎస్.రెడ్డి అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని వాసవి భవన్ లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారోత్సవాలలో భాగంగా.. ప్రపంచ జర్నలిస్టు దినం ను పురస్కరించుకొని మండలంలోని విలేకరులను మండల వాసవి క్లబ్ సభ్యులు శాలువా, ప్రత్యేక బహుమతితో గౌరవ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గౌరవ సన్మాన కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్ట్, మండల్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు జి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, సమాజంలో నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించే విషయంలో వాసవి క్లబ్ ముందంజలో ఉంటుందని కొనియాడారు.మండల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వంగవీటి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.... వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధినాయకత్వం పిలుపు మేరకు సెప్టెంబర్ 6వ తేదీని జర్నలిస్ట్ దేగా పరిగణిస్తారని, అందులో భాగంగానే జర్నలిస్టుల యొక్క కృషిని అభినందిస్తూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించామని, జర్నలిస్టులు సమాజంలోని ప్రతి సమస్యను వెలికి తీసి ప్రజలకు తెలిసే విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పలు సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠ కుమార్, వాసా శ్రీనివాసరావు, పివిడి ప్రసాద్, కిషోర్ కుమార్, బాబురావు, ప్రవీణ్, అఖిల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జె. సామ్యూల్, కార్యదర్శి ఎస్కె దస్తగిరి, గోవర్ధన్, ఎల్. నాగబాబు, తుమ్మల వెంకటేశ్వర్లు, ఆనంతుల శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**మునగాల,సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న గృహ యజమానులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల తహసిల్దార్. బి ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్. ఆధ్వర్యంలో 5 గురు లబ్ధిదారులకు, నిత్యవసర వస్తువుల సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఐ నారపరాజు రామారావు, పంచాయితీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, వేమూరి సత్యనారాయణ, గుండు లక్ష్మీనారాయణ, బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు. లబ్ధిదారులు మంద వీరయ్య, కిన్నెర గురవయ్య, ఇంద్రగంటి శ్రీనివాస్,కిన్నెర కోటేష్, మిరియాల రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి : డిసిపి కోటిరెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)** అల్వాల్ పరిధిలోని కొత్తచెరువు బతుకమ్మ కుంట వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బేబీ పాండ్ ను శుక్రవారం డిసిపి కోటిరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ సంబంధిత అధికారులు పరిశీలించారు. వినాయక నిమజ్జనం సజావుగా శాంతియుత సాంప్రదాయ బద్దంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీకాంత్, ఏ ఈ లక్ష్మి, పాల్గొన్నారు

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు

**అల్వాల్, సెప్టెంబర్ 6( నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని కానాజిగూడ డైరీ ఫామ్ రోడ్డులో వెలసిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో శ్రీ లక్ష్మి గణపతి నవరాత్రి మహోత్సవాలు జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలియపరిచారు. 7- 9- 24 శనివారం నుండి 17- 9- 24 మంగళవారం వరకు జరిగే నవరాత్రి మహోత్సవాలలో వర సిద్ధి ,మహాగణపతి, వెంకట లంబోదర, గజానన ,మహోధర, ఏకదంతా వక్రతుండా, విఘ్నరాజా, ధూమ్ర వర్ణ, మరకత, శ్రీ లక్ష్మీ గణపతి అవతారాలలో దర్శనమిస్తారని పేర్కొన్నారు. ప్రతిరోజు మరకత లక్ష్మీ గణపతి స్వామికి, 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, చండీ హోమాలు అన్న ప్రసాద్ వితరణ ఉంటుందని భక్తులకు తెలియపరిచారు. 11 రోజులు వరుసగా అభిషేక, హవన, దివ్య పత్రార్చనలో పాల్గొన్న వారికి మరకత గణపతి లాకెట్ ను మహా ప్రసాదంగా ఇవ్వబడుతుంది అని తెలియజేశారు. పాల్గొన భక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని భక్తులకు విన్నవించారు. శుభ బుధ వారం రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈరోజు అనగా బుధవారం శ్రీలేఖ( మ్యూజిక్ డైరెక్టర్ )ప్రత్యేకంగా విచ్చేసి దర్శనానంతరం, ఆలయ మర్యాదలతో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం



**అల్వాల్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని వెంకటాపురం డివిజన్ కన్వీనర్ జి కృష్ణ గౌడ్ అన్నారు. కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణేష్ విగ్రహాలు సుభాష్ నగర్ వార్డ్ ఆఫీస్ దగ్గర భూదేవి నగర్.మారుతి నగర్ కాలనీ. ఆర్బిఐ కాలనీలోమట్టి గణేష్ విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.ఏ బ్లాక్ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి , డివిజన్ వర్కింగ్ కన్వీనర్ టీవీ భాస్కర్. కేబుల్ శేఖర్. రఘునాథ్. ఎంకే నరేష్. వెంకట్రావు. మధుసూదన్ గౌడ్. సదానందం లక్ష్మణరావు. రాజన్. లక్ష్మి. జ్యోతి భాను. అంతోని పాల్గొన్నారు

# పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు



**మునగాల,సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్ శుక్రవారం అన్నారు. మండల పరిధిలోని మాధవరం రెవెన్యూ పరిధిలోని విజయ రాఘవాపురం గ్రామ రైతులకు సంబంధించిన సుమారు 50 ఎకరాల వరి పంట పొలాలు పూర్తిగా నీటమునిగి నష్టం వాటిల్లింది. సూర్యాపేట కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్, మండల వ్యవసాయ అధికారి తో కలిసి పర్యవేక్షించి సదరు రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బచ్చు అశోక్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు మునగాల మండలం తో పాటు జిల్లా పరిధిలో అనేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని ప్రభుత్వ అధికారులు పరిశీలించి నష్టపరిహార నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తారని, అలాగే జిల్లాలో, మండలాల్లో ఎక్కడెక్కడ పంటలు దెబ్బతిన్నాయో పూర్తిస్థాయిలో అధికారులు గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా పంట పొలాలను నష్టపోయిన రైతులు మండల వ్యవసాయ అధికారికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పంట నష్టపోయిన రైతులు బత్తిని లక్ష్మీనారాయణ,గన్న రవి, సుంకర రమేష్,గన్న లక్ష్మీనారాయణ, పస్తం వెంకన్న తదితరులు ఉన్నారు.

## ముల్కనూరులో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడంతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ ప్రెసిడెంట్ గజ్జల రమేష్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ సర్పంచ్ మాడుగుల కొంరయ్య, బొల్లంపల్లి కాంతారావు, ప్రొఫెసర్ వీరన్న నాయక్, ఏదుల పురం తిరుపతి, అశోక్, మహిళ నాయకులు చిదురాల స్వరూప, శారద తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరులో జర్నలిస్టు దినోత్సవం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం జర్నలిస్ట్ దినోత్సవం సందర్భంగా ప్రెస్ యూనియన్ అధ్యక్షులు మాట్ల హరికుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్య పోరాటంతోనే హక్కులు సాధించుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు మాడుగుల రామకృష్ణ కనకం వెంకటేష్ మేకల శ్యామ్, నాయకులు ఆదర్ రవీందర్, గజ్జల రమేష్, మాదుల వీరస్వామి, గోనెల సంపత్, బొల్లంపల్లి రాజు, తాడూరి చిరంజీవి,ఎల్తూరి ప్రేమ్ రాజ్, గుడి కందుల రాజు, వల్లపు రమేష్, పుల్ల రాంకుమార్, అందే సాల్మన్, రుద్రాక్ష సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆర్థికంగా ఎదగాలి

**- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**



**చేవెళ్ల సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):** యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లోని నాగర్ గూడ లో అడ్వకేట్ ఆఫీస్, ను చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కొండూర్గ్ పట్టణ కేంద్రంలో ఎ ఎస్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం రంగాలను ఎంచుకోవాలని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలక్షేపం చేయకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు ,చైర్మన్ లు ,మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పామేన జ్యోతి భీమ్ భరత్

**చేవెళ్ల సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లీ మండలం మహారాజ్ పేట్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ కలమ్మ, మనువడు వివాన్ జన్మదినోత్సవ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లీ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ పుష్పమ్మ గారు , చేవెళ్ల బి బ్లాక్ అధ్యక్షురాలు రమ్య మరియు శంకర్ పల్లీ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సేవా కార్యక్రమంలో దాతల సాయం కీలకమైనది: అమ్మనీ ఫౌండేషన్

**ఖైరతాబాద్: సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్) :** సేవా కార్యక్రమంలో దాతల సాయం ఎంతో కీలకమైనదని అమ్మని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అమ్మనీ మలుగు తెలిపారు. ఈ మేరకు నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యాయని అన్న. దీంతో వేలమంది నిరాశ్రయులయ్యారు పంటలు మునిగిపోయాయి, చెరువులు కుంటలు ఏకమయ్యాయి, నదీనదాలు పరవళ్ళు తొక్కుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో చేయి కలిపి ఆకలితో అలమటిస్తున్న వారికి పట్టెడన్నం పెట్టి ఆకలి తీరుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో తమ ఫౌండేషన్ ద్వారా ఖమ్మం, విజయవాడ, మహబూబాబాద్ ప్రాంతాలలో వరద బాధితులకు సాయం గా బాధితులకు కావలసిన తక్షణ సహాయంగా బెడ్ షీట్లు, దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు ఇతర నిత్యవసరాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.




## రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి:ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివిధ డివిజన్లలో చేపడుతున్న రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో చేపడుతున్న రోడ్ల పనులతో పాటు భారీ వర్షాలతో కొట్టుకు పోయిన రోడ్డులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, ఏఈ మల్లారెడ్డి, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక విగ్రహం అందజేత

**చేవెళ్ల సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):** వినాయక చవితి సందర్భంగా చేవెళ్ల మండలం పామేన గ్రామపంచాయతీ, వినాయక కమిటీకి పామేన మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, అల్లుడు బార్లపల్లి వరుణ్ రెడ్డి, వినాయక కమిటీకి వినాయక విగ్రహం అందజేశారు, వరుణ్ రెడ్డి గారు మాట్లాడుతూ, వినాయకుని ఆశీస్సులు పామేన గ్రామ ప్రజలపై ఉండాలని అందర్నీ సుఖ సంతోషాలతో వినాయకుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు గ్రామ నాయకులు ఎర్ర గోపాల్, తుమ్మలపల్లి వినోద్ కుమార్ అక్నాపురం శ్రీకాంత్ రెడ్డి గౌండ్ల సత్తయ్య, తుమ్మలపల్లి విజయ్ కుమార్ పట్నం శివ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## మునగాల ప్రజ్ఞ కృష్ణమూర్తికి దక్కిన అరుదైన గౌరవం

**మునగాల, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రం న్యూ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తికి శుక్రవారం అరుదైన గౌరవంతో పాటు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. వివరాల్లోకెళ్తే... పిల్లల విద్యాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న... రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ ప్రైవేట్ కాలేజీలో పనిచేస్తున్న ప్రైవేటు అధ్యాపకులకు ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేసి అత్యున్నతంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ఇచ్చే గౌరవ పురస్కారానికి... మునగాల మండల కేంద్రం లో ఉన్న న్యూ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్ నిర్వహించిన సన్మాన అవార్డుల పురస్కార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి మరియు విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు రమేష్ లచే గౌరవ సన్మానాన్ని,ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు. అనంతరం కాంచాని కృష్ణమూర్తి.. మాట్లాడుతూ.... నేను బీద కుటుంబంలో పుట్టి, బీఈడీ పూర్తి చేసి....



తదనంతరం ఉద్యోగ అన్వేషణ చేస్తూ.... కాలక్రమేన దాదాపు 25 సంవత్సరాల క్రింద మునగాల మండల కేంద్రానికి వచ్చి... అనేక ఆర్థిక ఒడిదుడుకులతో పాటు కష్టాల నడుమ,... ప్రజ్ఞ స్కూల్ ని స్థాపించి.... నేటి వరకు నిరంతరాయంగా కొనసాగిస్తున్నానని... దానితోపాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నానీ.... ప్రతి సంవత్సరం ఏ ఫలితాల్లోనైనా మా స్కూల్ విద్యార్థులే... ముందు వరుసలో ఉంటున్నారని.... నా ఈ 25 ఏళ్ల ప్రస్థానంలో.... నాతోపాటు పనిచేస్తున్న మా సిబ్బంది, నాకు సహకారం అందిస్తున్న పరిసర ప్రాంత మా విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న.... నా సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో సన్మానించడం నా జీవితంలో మర్చిపోలేని సంఘటన.... ఈ అరుదైన సంఘటన.... ద్వారా నేను మరింత చైతన్యంతో రాబోయే కాలంలో ముందుకెళ్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్య అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రస్థాయిలో అరుదైన గౌరవం పొందిన కృష్ణమూర్తినీ.. పాఠశాల సిబ్బంది, మండల పరిధిలోని ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అభినందనలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్ - ఊరెళ్ళ గ్రామంలో, పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్, ఉచిత వైద్య శిబిరం

**చేవెళ్ల సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని ఊరెళ్ళా గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ జాంగిర్ స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం వలన ముందస్తుగా వైద్య పరీక్షలు చేసుకోవడం వలన సకాలంలో వ్యాధినిగుర్తించవచ్చని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చునని అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని రోగాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చని అన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేసుకున్న వారికీ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ వారికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ విట్టలయ్య గారు మాజీ వార్డ్ మెంబర్లు మరియు గ్రామ ప్రజలకు పెద్దలకు నాయకులకు యువకులు ఉచిత వైద్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):** ఈనెల 7నుండి17వరకు జరగనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ కోరారు.రామగుండం పోలీస్ ఎం శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఉత్తర్వుల మేరకు, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, సిఐ శశిధర్ రెడ్డిల ఆదేశాల మేరకు మందమర్రి పోలీస్ స్టేషన్ లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్సై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు గణపతి మండపాల ఏర్పాటు కోసం పోలీసులకు తప్పకుండా సమాచారం అందించాలని,సమాచారం కొరకు **https://policeportal.tspolice.gov.in** వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని,గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ సమన్వయంతో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేసుకోవాలని, వృద్ధులకు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా ఉండేవిధంగా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని,



సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి10గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని సూచించారు. మండపాల్లో, నిమజ్జనం రోజు ఎట్టి పరిస్థితుల్లోనూ డీజెలను ఏర్పాటు చేయరాదని, గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని,అదేవిధంగా గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను కూడా నియమించాలని తెలిపారు. అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం పాటలు పాడడం చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడకూడదని సూచించారు.పోలీస్ పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని,మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కల్పించినట్లయితే తక్షణమే 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని,గణేష్ మండపాల వద్ద ఎప్పుడైనా అనుకోకుండా అగ్నిప్రమాదం సంభవించినట్లైతే ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో ఒక డ్రమ్ములో నీళ్లు రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపంలో 24గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడడం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ ఎఈ,మందమర్రి ఎఎస్ఐ మజీద్, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీలకు సంబంధించిన నేతలు,గణేష్ మండపాల నిర్వాహకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్పామ్ సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలి :జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్) :** జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ తోటల సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకొని పంటను కాపాడుకో వాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు తగ్గిన వెంటనే తోటల్లో నిలిచిన నీటిని కాలువల ద్వారా వీలైనంత త్వరగా బయటకు పంపించాలని, వంగిన లేత మొక్కలను నిలద్రొక్కి అవసరమైతే కర్ర ఊతమిచ్చి మొక్కను నిలబెట్టాలని తెలిపారు. లేత మొక్కలకు 1 గ్రా కార్బండాజిమ్ మందును ఒక లీటర్ నీటిలో నిలిపి ఆ ద్రావణాన్ని ఒక్కో మొక్క మొవ్వలో 100మి.లీ. చొప్పున పోసినట్లయితే మోపు కుళ్ళు తెగులు రాకుండా అరికట్టవచ్చని, కొమ్ము పురుగు ఆశించిన తోటల్లో నూతన నాటిన మొక్కలకు 1 గ్రా? కార్బండాజిమ్తో పాటు 2 మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును ఒక లీటర్ నీటికి కలిపి ఒక్కో మొక్కకు 100 మి.లీ. చొప్పున మొవ్వలో పోయాలని తెలిపారు.ఆయిల్ ఫామ్ పరాగ సంపర్కములో మొక్క తొలిదశలో రెండున్న సంవత్సరాల వరకు వచ్చిన మగ, ఆడ పూగుత్తులను తీసివేసి తదుపరి వచ్చిన పూగుత్తులలో పరాగ సంపర్కరము కొరకు ఎలడోబియస్ కామెరూనికస్ అనే కీటకాన్ని తప్పనిసరిగా విడుదల చేయాలని, అలా చేయకపోతే పరాగ సంపర్కం జరుగక కాయలు ఏర్పడక ఖాళీ గెలలు వస్తాయని తెలిపారు. ఇప్పుడే గెలలు వస్తున్న తోటలలో పరాగ సంపర్కము జరుగక గెలలు పెరుగక తెగులు వచ్చి కుళ్ళిపోయి, తరువాత వచ్చే గెలలకు సోకి నష్టపరిచే అవకాశం ఉందని, వర్షాలు తగ్గిన వెంటే అలా పెరగని, కుళ్ళిన గెలలను తీసివేసి 1 గ్రా? కార్బండాజిమ్ పొడిని లీటర్ నీటిలో కలిపి ఆ ద్రావణంతో మొక్కలో గెలలు వచ్చిన ప్రాంతంలో పిచికారీ చేసినట్లయితే సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ముదురు తోటలలో తీవ్రమైన గాలులకు అక్కడక్కడా మొవ్వ వంగిపోయి విరిగిపోవడం జరుగుతుందని, ఆ విధంగా మొవ్వ వంగిన మొక్కలలో, వంగిన ప్రాంతంలో ఉన్న ఆకులను కత్తిరించి 1 గ్రా? కార్బండాజిమ్ 1 లీటర్ నీటిలో కలిపిన ద్రావణంతో మొవ్వ భాగాన్ని పూర్తిగా తడపాలని తెలిపారు. వర్షాల కారణంగా ఆయిల్పామ్ సాగు రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు పాటించి దిగుబడి పొందాలని తెలిపారు.

## టిపిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్) :**టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాతరి స్వామి శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి,హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో పార్టీ కోసం కృషి చేస్తున్న నాయకులను,కార్యకర్తలను గుర్తించి పార్టీ బలోపేతానికి చేయూత అందించాలని కోరారు.

## సబ్ జూనియర్, జూనియర్ క్యారమ్ ర్యాంకింగ్ టోర్నమెంట్

**బెల్లంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర క్యారం అసోసియేషన్ సౌజన్యంతో హైదరాబాద్ జిల్లా క్యారం అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14,15తేదీల్లో హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రకాశం విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో సబ్ జూనియర్, జూనియర్, యూత్ ర్యాం కింగ్ క్యారం టోర్నమెంట్ జరుగనున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి ఆర్ బాలరాజు,ఆర్గనైజింగ్ కార్యదర్శి టి రాజన్న లు శుక్రవారం తెలిపారు.అండర్12( క్యాడెట్ ),అండర్ 14 (సబ్ జూనియర్ ),అండర్ 18(జూనియర్ ),అండర్ 21(యూత్ )విభాగాల్లో బాల,బాలికలకు సింగిల్స్ పోటీలు ఉంటాయన్నారు.ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈ నెల12లోగా పంపాలన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు.వివరాలకు 9440010404 సెల్ ఫోన్ లో సంప్రదించాలని వారు కోరారు.

## 4వ వార్డులో హెల్త్ క్యాంపు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు 4వ వార్డు కౌన్సిలర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో గోల్ బంగ్లా బస్తిలో శుక్రవారం మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల.శ్వేత హాజరై హెల్త్ క్యాంపు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత కొన్ని రోజుల నుండి ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణంలో జరగుతున్న మార్పుల వలన ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ముందు జాగ్రత్తగా ప్రజలకు అన్నిరకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యం,విద్య మీదనే ప్రత్యేక దృష్టి సారించారని,ఆయన దూరదృష్టితో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్,అబ్దుల్ జాబి,ఆర్ పి సుజాత,లలిత,బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆందోళన...



కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం న్యూస్ )కరీంనగర్ వేములవాడ ప్రధాన రహదారిపై ఉన్న బావుపేట కల్వర్టు రోడ్డు ప్రమాదకరంగా మారిందని, రోడ్డుపై గుంతల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాలస్వామి గౌడ్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరీంనగర్ వేములవాడ ప్రధాన రహదారిని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దారి ఇలా... వెళ్ళేదెలా ?

**కొడంగల్ సెప్టెంబర్ 6 ( నినాదం న్యూస్)**



దౌల్తాబాద్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామం నుంచి బాలంపేట్ వెళ్ళే దారి చాలా హీనంగా మారిపోయిందనీ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో దారిలో గుంతలు పడ్డాయని, గుంతలు పడి నీరు మలిచిందనీ, ఈగుంతలను దాటి ఎలా ప్రయాణం చేయాలని వారు వాపోతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల కు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈదారి బాగు చేయాలని ఎన్నిసార్లు అధికాలకు వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి సమస్యను పరిష్కరించాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి రాజు డిమాండ్ చేశారు.

## బస్తీ దవాఖానా అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తా

**- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి వెన్నెలగడ్డ లోని బస్తీ దవాఖానా లో నెలకొన్న సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే ప్రాంతాలలో బస్తీ దవాఖానాల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రత్యేక నిధులు కేటాయించి బస్తీ దవాఖానాలను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ సమావేశంలో పిహెచ్ సి వైద్యులు స్వర్ణలత, మాధవి, విజయ లలిత, అమృత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులు అందజేసిన కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులచే పర్యావరణాన్ని కాపాడుతామని, ప్లాస్టిక్ కవర్లు నిషేధించి చేతి సంచులు వాడుతామని, ప్లాస్టిక్ విడనాడదామని ప్రమాణం చేయించారు. వచ్చే వేసవికాలంలో (ఈత) స్విమ్మింగ్ నేర్చుకుంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, మల్లికార్జున్, పుణ్యవతి, నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోలా ఈశ్వరయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాషా దీక్షకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు సంపూర్ణ మద్దతు

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 6 నినాదం న్యూస్**



ఓల్డ్ పెన్షన్ స్కీం కోసం 108 రోజుల ఫలహార దీక్ష చేస్తున్న జాకారం హెచ్ఎం పాష కు 2024 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎంపికైన లింగాల పద్మావతి శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలియజేశారని పాషా తెలిపారు.తాను చేస్తున్న దీక్ష తేదీకి 68 వ రోజుకు చేరుకుంటుందని పాషా తెలిపారు.పాషా దీక్షలో విజయం సాధించి అందరి మన్ననలు పొందాలని పద్మావతి ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి

**-ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్ (**




జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి సహితం ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నదని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని,అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉన్నదని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమ కూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సం పూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్న లిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తాయని అన్నారు.

# పారిశుధ్య విభాగం పర్యవేక్షకుడు ప్రశాంత్ కు సన్మానం, ప్రశంసా పత్రము, నగదు బహుమతి

## కమిషనర్ సౌజన్య, మేనేజర్ పవన్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్)**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ లో గత 5 సంవత్సరాలుగా తన పరిధిలో ఎంతో నిబద్ధతతో పారిశుధ్య కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రర్యవేక్షితున్న ప్రశాంత్ కమిషనర్ సౌజన్య మేనేజర్ పవన్ ఇతర అధికారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసిన ప్రశాంత్ పనితములు గుర్తించి కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రము నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా 13వ డివిజన్ ప్రజలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ మేనేజర్ ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ డివిజన్ లో కొన్ని సంవత్సరాలుగా ఉన్న డంపుయార్డు సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఒకే ఒక వారంలో పరిష్కరించటం మాకెంతో ఊరటనిచ్చిందనీ ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.నిబద్ధతతో, చిత్తశుద్ధితో తీసుకొనే నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని చెప్పటానికి ఇది ఒక మంచి ఉదాహరణ అని అధికారుల తీరును కొనియాడారు. ఉన్నతాధికారులు ప్రశాంత్ లాంటి ఉద్యోగులను ప్రోత్సహిస్తూ వారి క్రింది స్థాయిలో పనిచేసే వారికి కావాల్సిన పనిముట్లు, వాహనాలు సమకూర్చి ప్రజల సమస్యలను పరిష్కరించటంలో ఎప్పుడు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో13వ డివిజన్ అధ్యక్షులు గంగాధర్ లింగాల,డివిజన్ సభ్యులు మౌలాలి, అజయ్ బాబు, సునీల్, తాళ్లూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాకు సిరిసిల్ల జోన్ వద్దు, చార్మినార్ జోన్ ఏ ముద్దు

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 6( నినాదం న్యూస్)**



మెదక్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో మెదక్ జిల్లాలో సిరిసిల్ల జోన్లో కలపడం వలన అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయని, తద్వారా మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని, మెదక్ జిల్లా ను రాజన్న సిరిసిల్ల జోన్ నుండి చార్మినార్ జోన్‌లోకి మార్చేలా కృషి చేయాలని మెదక్ ఎంపి రఘునందన రావుకి జిల్లా కమిటీ పక్షాన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఇందులో భాగంగా బాధ్యులు నర్సింలు, పరమేష్, సందీప్, శైలజ, నాగరాజు ఉన్నారు.

# ఇక్కడే మొదలు..

- మంథనిలో గణపతి నవరాత్రులకు 110 ఏళ్లు
- రాష్ట్రంలోనే ప్రత్యేకత
- రావులచెరువుకట్ట వీధిలో శతవసంత ఉత్సవాలు







రావుల చెరువుకట్ట వీధి గణపతి

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వీధి వీధిన వేదికలతో విఘ్నేశ్వరుని వేడుకలు నిర్వహించనున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నవరాత్రి ఉత్సవాలకు మంథనికి ప్రత్యేకత ఉంది. 110 ఏళ్లుగా ఇక్కడ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మంథనికి చెందిన బ్రాహ్మణులు ఉపాధిలో భాగంగా వంటలు వండేందుకు మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు వెళ్లేవారు. అక్కడ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆసక్తి కలిగించడంతో కొందరు. బ్రాహ్మ ణులు అక్కడి నుంచి 1914లో గణేష్ విగ్రహాన్ని తీసుకొచ్చి ఉత్సవాలు ప్రారంభించారు. అప్పట్లో మంథని అంతటికీ కలిపి ఒకేచోట సర్వజన గజానన మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. మొదట్లో వాగుగడ్డ ప్రాంతంలో మొదలైన ఉత్సవాలు తర్వాత ఎంజేరుకట్ట హనుమాన్ ఆలయానికి మారాయి. కాలక్ర మంలో మంథనిలోని అన్ని వీధుల్లో గణపతి మండపాలు వెలిశాయి.

**ఇక్కడ 110 యేళ్లుగా..**

మంథని పెంజేరుకట్ట హనుమాన్ ఆలయంలో 110సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలు కొన సాగుతున్నాయి. మంథనికి చెందిన పెండ్యాల సీతారాం, గట్టు సీతయ్య, మోతేరాం రాజేశ్వర రావు, చిల్లప్పగారి రాజన్న, మందెన జగన్నాథం, లక్ష్మయ్య, నారంభట్ల కిష్టయ్య, టక్కేగారి మల్లన్న, మోతే రాంగారి గణపతి, మందెన లింగన్న, మోతేరాంగారి బాపు తదిత రులు ఇక్కడ సిద్ధి బుద్ధి గణపతి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఉత్సవాలు నిర్వహించారు. స్వాతంత్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో మన ఐక్యతను దెబ్బతీసేందుకు బ్రిటిష్ పాలకులు ప్రత్యేక దృష్టి సారించారట. నలుగు దీని ఒకే చోటుకు చేరనిచ్చేవారు కాదట. ఆ తరుణంలో నవరాత్రి ఉత్సవాలు " ఐక్యతకు స్ఫూర్తిని నింపేలా ఎంతగానో ఉపక రించాయని పూర్వీకులు చెప్పేవారట. నవరాత్రి ఉత్సవాల వల్ల భక్తితోపాటు, ఐక్యత సాధ్యమైందని పూర్వీకులు చెప్పేవారట. హనుమాన్ ఆలయంలో మొదటి నుంచి సిద్దిబుద్ది సమేత గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేయడం అనవాయితీగా వస్తోంది.

**రావులచెరువుకట్టలో శత వసంతాలు...**

మంద మంథని రావులు చెరువు కట్ట వీధిలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఏటా ఇక్కడ ఘనంగా ఉత్సవాలు నిర్య హిస్తున్నారు. 1969 నుండి వేదిక మారి మంథని రామన్న హనుమాన్ ఆలయంలో నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాదితో వందేళ్లు ఉత్సవాలకు వందేళ్లు నిండాయి. దీంతో రావులచెరువు కట్ట వీధిలో ఈనెల 7 నుంచి 17 వరకు శత వసంతాల వేడుకలు నిర్వహించనున్నట్లు స్థానికులు తెలిపారు. తొమ్మిది రోజులపాటు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమా లుంటాయని తెలిపారు. శనివారం గాంధీ చౌక్ నుంచి రావుల చెరువు కట్ట వరకు బోనాలు, కోలాటాల గణపతి విగ్రహ . శోభయాత్ర నిర్వహిస్తామన్నారు. వీధి వీధిన మండపం మంథని పట్టణంలో ప్రతి వీధిలోనూ గణపతి మండపాలు వెలిశాయి లక్ష్మీనారాయణ స్వామి ఆలయం, మందాట, నడివీధి, వడ్ల వీధిలో దశాబ్దాలుగా ఉత్సవాల నిర్వహిస్తున్నారు.

## జేఎల్ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పదోన్నతులకి దరఖాస్తులు



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ల నుంచి డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన సర్క్యులను కళాశాల విద్య కమిషనర్ జారీ చేశారు. అర్హులైన జూనియర్ లెక్చరర్లు పదోన్నతులు పొందడం కోసం ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూనియర్ లెక్చరర్ల నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందేందుకు పీజీలో 55 శాతం మార్కులను సాధించి ఉండాలి. నెట్, స్లెట్‌తో పాటు పీహెచ్‌డీ కలిగి ఉండాలి. గతంలో జూనియర్ లెక్చరర్లు నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొంది.. తిరిగి జేఎల్‌కు వెళ్లిన వారు ఇప్పుడు పదోన్నతి పొందేందుకు అనర్హులు. అలాగే జూనియర్ కాలేజీల్లో లైబ్రేరియన్స్‌గా పనిచేస్తున్న వారు డిగ్రీ కాలేజీల్లో లైబ్రేరియన్స్.. వారితోపాటు ఫిజికల్ డైరెక్టర్లుగా పనిచేస్తూ.. డిగ్రీ కాలేజీల్లో పీడీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

## కృష్ణమ్మకు పోటెత్తిన వరద.. శ్రీశైలం 6 గేట్లు ఎత్తివేత..



**నాగర్‌కర్నూల్ :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.64 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 884.4 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 212.9 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,631 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.